రచయిత: గేబ్రియల్ గార్షియా మార్క్వెజ్ స్వేచ్ఛానువాదం: కిరణ్మయి




# పంజరం

# ఈవారం కథ

పంజరం పూర్తయింది. అలవాటుగా బాల్తజార్ దాన్ని చూరుకు వేళ్ళాడదీశాడు. అతని భోజనం అయ్యేటప్పటికి అందరూ ఆ పంజరాన్ని చూసి ప్రపంచంలోకెల్లా అందమైనదంటూ మెచ్చుకోవడమే! దాన్ని చూడ్డానికి ఎంతమందొచ్చారంటే, ఇంటిముందొక గుంపు తయారైంది. బాల్తజార్‌కి ఒక స్థితిలో విసుగొచ్చి దాన్ని కిందపెట్టి ముందువైపు దుకాణం మూసేశాడు.

"పందుకోతిలా ఉన్నావు, కాస్త గడ్డం చేసుకో" అతని భార్య గుర్తు చేసింది.

"భోజనం తర్వాత గడ్డం గియ్యకూడదు" బాల్తజార్ సమాధానం.

రెండు వారాల పాటు జుట్టు కురచగా, గరుకుగా, గుబ్బం కుచ్చులా పెరిగింది. అతని ముఖంలో చిన్న పిల్లాడి భయం ఉంది కానీ అది నిజం కాదు. మొన్న ఫిబ్రవరిలోనే ముప్పై ఏళ్ళు వచ్చాయి. పెళ్ళీ, పిల్లల బాదరబందీ లేకుండా నాలుగేళ్ళుగా ఉర్సులాతో కాపరం చేస్తున్నాడు. ఈ బతకటంలో జాగ్రత్తపడడం నేర్చుకున్నాడుగానీ, భయపడాల్సిన అవసరం లేకపోయింది. తను చేసిన పంజరం ప్రపంచంలోకెల్లా అందమైన పంజరంగా కొంతమంది అనుకుంటారని కూడా అతనికి తెలీదు. చిన్నప్పటి నుంచి చేసే పని ఇదేనేమో, ఏ పంజరం కంటేనూ దీనికి పెద్ద ఎక్కువ కష్టపడలేదు.

"అలా అయితే కొంచెం సేపు నడుం వాల్చు. ఆ గడ్డం వేసుకుని నలుగురికి ముఖం చూపించలేవు" అంది ఉర్సులా.

"తను పడుకున్న తాళ్ళ ఉయ్యాలలోంచి చాలాసార్లే లేవాల్సి వచ్చింది బాల్తజార్‌కి. చుట్టుపక్కల వాళ్ళు పంజరం చూడాలంటూ వచ్చారు. అప్పటివరకూ దాని గురించి ఉర్సులా పట్టించుకోలేదు. ఆమెకు విసుగ్గా వుంది. ఈ పంజరం వలన తను రోజూ చెయ్యాల్సిన వడ్రంగి పని పక్కన పెట్టేశాడు. రెండు వారాలుగా సరిగ్గా నిద్రపోలేదు. ఓ రాత్రివేళ ఏవేవో కలవరింతలు. పైగా గడ్డం గీసుకోవాలన్న విషయం గుర్తురాలేదు.

కానీ పంజరాన్ని చూసింతర్వాత ఆమె విసుగు ఒక్కసారి కరిగిపోయింది. బాల్తజార్ కునుకుతీసి లేచేటప్పటికి అతని చొక్కా, పాంటు ఇస్త్రీ చేసేసి, ఉయ్యాల దగ్గర కుర్చీలో పెట్టింది. పంజరాన్ని తెచ్చి బల్లమీద పెట్టింది. కొంచెంసేపు నిశ్శబ్దంగా పరిశీలించి-

"ఎంత ఖరీదు చెప్తావు" భర్తని అడిగింది.

"ఏమో తెలీదు- ముప్పై 'పెసో'లు చెబుదామనుకుంటున్నా, ఇరవై అయినా ఇవ్వకపోతారా అని."

"యాభై అడుగు. రెండు వారాల నుంచి నిద్రాహారాల్లేవు. పైగా ఇది కొంచెం పెద్దది కూడాను. గట్టిగా మాట్లాడితే, ఇప్పటివరకూ నేను ఇంత పెద్ద పంజరాన్ని చూసి ఉండను."

బాల్తజార్ గడ్డం గియ్యడం మొదలుపెట్టాడు.

"యాభై ఇస్తారంటావా?"

"మోన్షియల్‌కి అది పెద్ద ఎక్కువేం కాదు. అయినా ఈ పంజరం అంత ఖరీదూ చేస్తుంది. అసలు అరవై అడగొచ్చు."

బయట మూగ ఎండ. ఏప్రిల్ మొదటి వారమైనా వేడి కొంచెం భరించేదిగానే ఉంది. పక్షుల కిలకిలారావాల వల్లనేమో!

తను తయారైన తర్వాత బాల్తజార్ పెరటి తలుపు తీశాడు, ఇల్లు కొంచెం చల్లబడుతుందని. బిలబిలమంటూ ఓ గుంపు పిల్లలు లోపలికొచ్చేశారు. ఊరు ఊరంతా పాక్కింది.

ఆక్టేవియో గిరాల్డో ఆ ఊరి డాక్టరు. పెద్దవాడైనా సరదాలు పోలేదు. ఉద్యోగం అంటే ఓ విసుగు మొదలైంది. మధ్యాహ్నం భార్యతో భోజనం చేస్తున్నప్పుడే అనుకున్నాడు పంజరం గురించి. ఆయన భార్య జబ్బు మనిషి. ఆవిడకి పిట్టలంటే మహాప్రాణం. మేడమీద వరండాలో కొన్ని పూలకుండీలు, రెండు పంజరాలు పెట్టుకుంది. మరీ ఎండలు ముదిరినప్పుడు ఇంట్లోని బల్ల అక్కడేస్తారు. ఆవిడకి పిట్టలంటే ఎంత ప్రాణమో, పిల్లులంటే అంత అసహ్యం- పిట్టల్ని తినేస్తాయని!

ఆవిడని దృష్టిలో పెట్టుకునే గిరాల్డో ఓ పేషెంట్‌ను చూసి వస్తూ దారిలో పంజరం చూద్దామని బాల్తజార్ ఇంటిదగ్గర ఆగాడు.

అప్పటికే చాలామంది చేరి ఉన్నారు. అందరికీ కనిపించేలా పంజరం పెట్టి ఉంది. పంజరం పైభాగం డోమ్‌లా వైరుతో చేసి ఉంది. లోపల మూడంతస్థులున్నాయి. పిట్టలు అటూ ఇటూ తిరగడానికి దారులు, వాటికి పెట్టిన పలుకులు తినడానికి విభజనలు, ఆటలాడడానికి బుల్లిబుల్లి ఉయ్యాలలు! అది పెద్ద ఐస్ ఫ్యాక్టరీ మినీ మోడల్‌లా ఉంది. డాక్టరుగారు దాన్ని తాకకుండా నిశితంగా పరిశీలించారు. తను విన్నదానికంటే బావుంది. తన భార్యకి బహుమతిగా ఇవ్వాలని ఊహించుకున్న దానికంటే అందంగా ఉంది.

ఆ గుంపులో బాల్తజార్‌ని మెచ్చుకోలుగా చూస్తూ "అద్భుతంగా ఉంది!" అన్నాడు.

"నువ్వు గొప్ప భవనాల్ని కట్టగల వాడివోయ్" అన్నాడు.

బాల్తజార్ కొంచెం సిగ్గుపడ్డాడు.

"నిజంగా అంటున్నాను" అన్నాడాయన. గిరాల్డో బొద్దుగా, ముద్దుగా ఉంటాడు. చిన్నప్పుడు అందంగా ఉన్న స్త్రీలా సొగసుగా ఉంటాడు. ఆయనవి అందమైన చేతులు. గొంతు కూడా మంత్రోచ్చారణలోని గాంభీర్యంతో ఉంటుంది.

వేలం వెయ్యబోతున్న దాన్ని చూసినట్టు అటూ ఇటూ తిప్పుతూ, "అసలిందులో పిట్టలు పెట్టక్కర్లేదు. అలా చెట్టుకు వేళ్ళాడదీస్తే దానితోన్న అదే పాడేస్తుందేమో కూడా!" మహాముచ్చట పడిపోయాడు. ఒక్క క్షణం ఆగి,

"సరే, నేను దీన్ని తీసుకుంటాను" అన్నాడు.

"అమ్మేశామండీ"- ఉర్సులా అంది.

"జోస్ మోన్షియల్ గారి అబ్బాయి కోసం చేశానండి. అతను ప్రత్యేకంగా అడగాడు" బాల్తజార్ చెప్పాడు.

వెంటనే గిరాల్డో మర్యాద ఉట్టిపడుతూ,

"అతను ఇచ్చిన డిజైనా ఇది!"



రచయిత: గాబ్రియెల్ గార్సియా మార్క్వెజ్ స్వేచ్ఛానువాదం: కల్యాణి

# పంజరం

"ఎంత అందంగా ఉంది!" మోన్షియల్ భార్య ఆశ్చర్యంతో, ఆనందంతో బాల్తజార్‌ని లోపలకి ఆహ్వానించింది.
"పుట్టిందగ్గర్నుంచీ ఇంత అందమైన పంజరాన్ని నేను చూడలేదు సుమా" అంది ఆవిడ అద్భుతాన్ని చూస్తున్నట్లు. వెనుక ఉన్న జనాన్ని విసుగ్గా చూస్తూ-

"అచ్చే కాదు. అతను పంజరం కావాలన్నాడు ఒక పెద్ద పక్షి జంట కోసం." (దక్షిణ అమెరికాలో కనిపించే ఈ పెద్ద పక్షులు కాకి తెగలోకి వస్తాయి. మగపక్షి నలుపు, పసుపు, చెంగావి కలయికలతో, ఆడపక్షి పసుపు, ఆకుపచ్చ కలయికలతో ఉంటుంది.)

"కానీ ఇది అలాంటి పక్షి జంట కోసం చేసే పంజరం కాదే!"

"కాదండీ, అందుకోసమే చేశాను" బాల్తజార్ పంజరంకి దగ్గరగా జరిగాడు. అతని చుట్టూ పిల్లలు చేరారు.

"దీని కొలతలన్నీ జాగ్రత్తగా తీసుకున్నాను" చూపుడు వేలితో అన్ని విభజనలూ చూపిస్తూ, గుప్పెటి కణుపులతో పంజరం పై భాగాన్ని కొట్టాడు. ఝుమ్మని తీగెలు ప్రతిధ్వనించాయి.

"ఇంతకంటే గట్టి వైరు మీకెక్కడా దొరకదు. ప్రతి అతుకూ బయటనుంచీ, లోపలనుంచీ వేశాను."

"ఇది చిలకకి కూడా సరిపోతుంది." మధ్యలో ఓ పిల్లాడు అన్నాడు.

"అది ఎలాగా ఉంది" బాల్తజార్ అన్నాడు.

డాక్టర్‌గారు తలతిప్పుతూ అన్నారు. "అతను నీకు డిజైనైతే ఇవ్వలేదు కదా! ఊరికే, ఇంత పెద్దది కావాలని అడిగాడు, కొలతలూ, గట్రా ఇవ్వకుండా, అంతేనా?"

"అవును అంతే" అన్నాడు బాల్తజార్.

"అయితే గొడవలేదు. ఆ రెండు పక్షులూ పట్టేలా మరో పంజరం ఇస్తాం. ఇది వేరే పంజరం అన్నమాట. వాళ్ళడిగిన పంజరం ఇదే అనడానికి ఆధారాలేం లేవు కదా!"

"ఇదే అది. అందుకోసమే చేశాను" అన్నాడు బాల్తజార్ అయోమయంగా.

గిరాల్డో అసహనంగా కదిలాడు.

ఉర్సులా భర్తని చూస్తూ "నువ్వింకోకటి చెయ్యొచ్చు కదా!" అంది. గిరాల్డో వైపు చూసి "మీకేం హడావుడి లేదుకదా బాబూ?" అంది.

"మా ఆవిడకిస్తానని ఈ పూటే మాటిచ్చాను" అన్నాడు.

"మరోలా అనుకోకండి గానీ, ఒకసారి అమ్మేసిన దానిని మళ్ళీ అమ్మలేనండీ" అన్నాడు బాల్తజార్.

గిరాల్డో పెదవి విరిచాడు. మెడకింది చెమటను చేతిరుమాలుతో తుడుచుకుంటూ ఆ పంజరాన్ని మళ్ళీ తదేకంగా చూశాడు. ఒడ్డుదాటి సముద్రంలోకి వెళ్ళిపోతున్న ఓడను చూసే చూపు అది.

"ఎంతిస్తారు వాళ్ళు నీకు?"

బాల్తజార్ ఉర్సులా కళ్ళలోకి చూశాడు.

"అరవై పెసోలండీ" ఉర్సులా సమాధానం చెప్పింది.

గిరాల్డో పంజరం మీంచి చూపు మరల్చలేదు.

"చాలా బావుంది! చాలా చాలా బావుంది" అన్నాడు. మోహావేశంతో. మరోసారి చూసి విసురుకుంటూ చిరునవ్వుతో బయటికి నడిచాడు. ఈ సంఘటన తాలూకు ఛాయలు మరి ఆయన ముఖం మీద లేవు.

వెళ్తూ మాత్రం- "మోన్షియల్ బాగా డబ్బున్నవాడు" అన్నాడు.

నిజానికి జోస్ మోన్షియల్ కనిపించినంత డబ్బున్నవాడేం కాదు- కానీ అలా అనడానికి కావలసినవన్నీ చెయ్యగల సమర్థుడు. రెండిళ్ళ అవతల ఉన్న అతని ఇంట్లో లేని సామాను లేదు. ఆయన ఆ పూట పంజరం సంగతి ఇంకా పట్టించుకోలేదు. మధ్యాహ్నం కునుకు తీస్తున్నాడు. అతని భార్యకి చావు భయం. అందుకే తలుపులూ, కిటికీలు బిడాయించి లోపల మంచం మీద కళ్ళు తెరుచుకుని పడుకుని నీడలో ఉన్న ఆ గదిని చూస్తోంది.

ఇంతలో బయట సందడి వినిపించింది. మోన్షియల్ భార్య ముందు గదివైపు గది తలుపు తెరిచింది. ఒక గుంపూ- వాళ్ళ మధ్య బాల్తజార్, పంజరంతో. తెల్లటి బట్టలు వేసుకున్నాడు. నున్నటి గడ్డంతో, హుందాగా ఉన్నాడు. డబ్బున్న వాళ్ళను కలిసే పేదవాళ్ళకు ఉండే మర్యాదైన నిక్కచ్చితనంతో నిలబడి ఉన్నాడు.

"ఎంత అందంగా ఉంది!" మోన్షియల్ భార్య ఆశ్చర్యంతో, ఆనందంతో బాల్తజార్‌ని లోపలికి ఆహ్వానించింది.

"పుట్టిందగ్గర్నుంచీ ఇంత అందమైన పంజరాన్ని నేను చూడలేదు సుమా" అంది ఆవిడ అద్భుతాన్ని చూస్తున్నట్టు. వెనక ఉన్న జనాన్ని విసుగ్గా చూస్తూ-

"ఈ జనం వచ్చి ఒక సర్కస్ చేసేలోగా లోపలికి తీసుకురా" అంది.

బాల్తజార్‌కి మోన్షియల్ ఇల్లు కొత్తేం కాదు. తనకున్న పేరుకి, పనితనానికి ఇంతకుముందు పిలిపించుకుని వడ్రంగి పని చేయించుకున్నారు. కానీ డబ్బున్నవాళ్ళ మధ్య తనెప్పుడూ హాయిగా మసలలేదు. వాళ్ళ గురించి అప్పుడప్పుడు ఆలోచిస్తూండేవాడు. వాళ్ళ వాదనల గురించి, వాళ్ళ అందవికారమైన భార్యల గురించి, వాళ్ళ అనారోగ్యాల గురించి విన్నాడు. వాళ్ళను చూస్తే అతనికి జాలి వేసేది. ఆ ఇళ్ళలో బాల్తజార్ ఎప్పుడూ తిన్నగా నడవలేదు కూడా!

"పెపే ఇంట్లో ఉన్నాడామ్మా" అడిగాడు.

పంజరం టేబుల్ మీద పెట్టాడు.

"స్కూలుకెళ్ళాడు. వచ్చేసే వేళయింది. ఆయన స్నానం చేస్తున్నారు", మోన్షియల్ భార్య అంది.

నిజానికి మోన్షియల్‌కి స్నానం చేసే తీరికే లేదు. ఈ హడావుడి ఏమిటో చూడడానికి బయటకు వస్తూ కొంచెం ఆల్కహాల్ పుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నాడు. ఆయన ఎంత జాగ్రత్తపరుడంటే, ఫాన్ వేసుకోకుండా మధ్యాహ్నం నిద్రపోతాడు- తను పడుకున్నప్పుడు ఇంట్లో శబ్దాలు వినిపిస్తాయని.

"ఏమిటి హడావుడి" అంటూ లోపల్నుంచి అరిచాడు.

"ఎంత బావుందో ఇది మీరే చూడండి" అతని భార్య పిలిచింది.

లావుగా, ఒళ్ళంతా జుట్టుతో తువ్వాలు కట్టుకుని బెడ్‌రూం కిటికీ దగ్గరకు వచ్చాడు.

"ఏమిటది" అడిగాడు.

"పెపే కోసం పంజరం" బాల్తజార్ చెప్పాడు.

మోన్షియల్ భార్య అతనివైపు అర్థం కానట్టు చూసింది.

"ఎవరిది".

"'పెపే'ది." బాల్తజార్ మళ్ళీ అన్నాడు. మోన్షియల్ వైపు తిరిగి "...చేసి పెట్టమని చెప్పి వెళ్ళారు" అన్నాడు.

వెంటనే ఏమీ కాలేదు కానీ, ఒకటి, రెండు నిముషాల్లో మోన్షియల్ కేవలం చెడ్డీతో బయటకు వచ్చాడు.

"పెపే!" గాండ్రించాడు.

"ఇంకా ఇంటికి రాలేదు." అతని భార్య భయపడుతూ సమాధానం చెప్పింది.

ఇంతలో పెపే గుమ్మంలో ప్రత్యక్షమయ్యాడు. పన్నెండేళ్ళుంటాయేమో! కళ్ళల్లో తల్లి పోలిక– అదే విషాదం.

"ఇలా రా! ఇది చెయ్యమని అతన్ని అడిగావా?"

పెపే తల వంచుకున్నాడు. జుట్టు పట్టుకుని అతడి తల ఎత్తి తన కళ్ళల్లోకి చూసేలా చేశాడు అతని తండ్రి.

"సమాధానం చెప్పు."

పెపే మాటా పలుకూ లేకుండా పెదవి కొరుక్కుంటూ నిలబడ్డాడు.

"ఏవండీ" పక్కనించి అతని భార్య అర్థించింది.

పిల్లాడ్ని వదిలేసి బాల్తజార్ వైపు తిరిగి అన్నాడు. "ఏమనుకోకు బాల్తజార్. పంజరం చెయ్యబోయే ముందు నన్నడిగి ఉండాల్సింది. పిల్లాడి మాటను నిజమే అనుకుని చేసేడమే?" ఇంక ఎక్కువ ఆవేశపడకుండా తనను తను సంబాళించుకున్నాడు. పంజరం వైపు చూడకుండా దాన్ని ఎత్తి పట్టుకుని బాల్తజార్‌కిచ్చాడు.

"ఈ పళంగా దీన్ని తీసుకుపో. ఎవరిక్కావాలంటే వాళ్ళకి అమ్ముకో. దయచేసి నాతో ఏమీ వాదించకు" మెల్లగా బాల్తజార్ వీపు తట్టి– "డాక్టర్ నన్ను ఉద్రేకపడద్దన్నాడు" అన్నాడు.

అప్పటివరకూ పిల్లవాడు కదలక మెదలక నిలబడి ఉన్నాడు. బాల్తజార్ అర్థం కానట్టు ఆ పంజరాన్ని పట్టుకుని ఆ బాబు కళ్ళల్లోకి చూసినప్పుడు మాత్రం, అతను కాళ్ళు తపతప లాడించి, నేలమీద పొర్లాడ్డం మొదలుపెట్టాడు. అతని గొంతులో గుర్రుమనే ఏడుపు.

మోన్షియల్ చలించకుండా వాడివైపు చూశాడు. తల్లి అతన్ని ఊరడించే ప్రయత్నం చేసింది. "వాడిని లేపకు. బుర్రబద్దలు కొట్టుకోనీ కావాలంటే. అప్పుడు ఉప్పు నిమ్మకాయ రాయి ఆ దెబ్బలమీద. మండి మరింత అరుస్తాడు– వెధవ" అన్నాడు.

పెపే గొంతు చించుకుని అరుస్తున్నాడు. కన్నీళ్ళు లేవు. అతని ముంజేతులు పట్టుకుని తల్లి అతన్ని ఆపే ప్రయత్నం చేస్తోంది.

"వదిలెయ్ వాడిని!" మోన్షియల్ హుంకరించాడు.

చచ్చిపోతున్న పిచ్చికుక్కను చూస్తున్నట్టు చూశాడు బాల్తజార్ ఆ పిల్లాడ్ని. దాదాపు నాలుగ్గంటలయింది. ఆ సమయంలో ఉర్సులా ఇంట్లో ఒక పాత పాట పాడుకుంటూ ఉల్లిపాయలు తరుగుతోంది.

"పెపే" బాల్తజార్ పిలిచాడు.

అతని దగ్గరకు వెళ్ళాడు. నవ్వుతూ పంజరాన్ని పిల్లాడికి అందేలా పట్టుకున్నాడు. ఆ పిల్లాడు ఎగిరి దాన్ని కౌగలించుకున్నాడు. అది వాడంత ఎత్తూ ఉంది. ఏమనాలో తెలీక వైర్ల నేతలోంచి బాల్తజార్‌నే చూస్తు నిలబడ్డాడు. ఒక్క కన్నీటి బొట్టు కూడా కార్చలేదు.

"బాల్తజార్" మోన్షియల్ మెత్తటి కంఠంతో, "దీన్ని వెనక్కి తీసుకుపో."

"అతనికిచ్చేసెయ్" తల్లి గట్టిగా పిల్లాడ్ని మందలించింది.

"ఉంచేసుకో" బాల్తజార్ మోన్షియల్ వైపు చూసి "అతని కోసమే చేశాను కదా!" అన్నాడు.

మోన్షియల్ బాల్తజార్ వెనకాలే ముందు గదిలోకి వచ్చి, అతని దారికడ్డంగా నిలబడుతూ– "పిచ్చిగా ఆలోచించకు బాల్తజార్, పంజరాన్ని తీసేసుకో. నేను దానికి డబ్బులివ్వట్లేదు" అన్నాడు.

"ఫర్వాలేదు. నేను అది కేవలం పెపే కని చేశాను. దాన్నుంచి డబ్బేమీ ఆశించలేదు" అన్నాడు.

అప్పటి వరకూ పిల్లవాడు కదలక మెదలక నిలబడి ఉన్నాడు. బాల్తజార్ అర్థంకానట్టు ఆ పంజరాన్ని పట్టుకుని ఆ బాబు కళ్ళలోకి చూసినప్పుడు మాత్రం అతను కాళ్ళు తపతప లాడించి, నేల మీద పొర్లాడ్డం మొదలుపెట్టాడు.

మీ స్వంత
ఇన్సులిన్ పంప్ ద్వారా
మీ అంతట మీరే ఇన్సులిన్
ఇంజక్షన్ చేసుకోండి
భారతావనిలో ప్రప్రథమం
చక్కెర వ్యాధిగ్రస్తులకు
శుభవార్త
బటన్ నొక్కిన వెంటనే ఆటోమేటిక్ ఇంజక్షన్ మందు విడుదల ప్రవాహం ఎంతో త్వరితం. తేలికైనది, తీసుకుపోవుటకు వీలైనది. & 100% సురక్షితం.
ఆర్డర్ ఫారమ్:
రూ. 360/- డిమాండ్ డ్రాఫ్ట్ ఇందుతో జతపరచబడినది. వి.పి.పి. ద్వారా ఒక పీస్‌ను దయచేసి పంపండి.
పేరు: ..............................
చిరునామా:..........................
..................ఫోన్: ...........
గ్లోబల్
మౌల్డ్‌టెక్ లిమిటెడ్,
6-3-1186/ఎ, రాజ్‌భవన్‌రోడ్,
బేగంపేట, హైదరాబాద్.
ఫోన్స్: 312815, 312206, 317469


# పంజరం

రచయిత: గేబ్రియల్ గార్సియా మార్క్వెజ్ స్వేచ్ఛానువాదం :



ఆమె అర్థరాత్రి వేళకి పడుకుంది. స్నేహితులు విడిచి పెట్టేసిన చావిట్లో, బాల్తజార్ ఓ గదిలో ఉన్నాడు. కొద్దిగా వెలుతురుంది. చిన్న చిన్న బల్లలున్నాయి. ఒక్కోదానికి నాలుగు కుర్చీలు.

బాల్తజార్ జనం మధ్యలోంచి దారి చేసుకుంటూ బయటకి వచ్చేశాడు. అప్పటికే మోన్టియల్ గది మధ్య నిలబడి అరిచేస్తున్నాడు. అతని ముఖం పాలిపోయి ఉంది. కళ్ళు ఎర్రబడుతున్నాయి.

"వెధవా– నీ బోడి పంజరాన్ని తీసుకు పో. ఈ ఇంట్లో ఓ పనికి మాలిన వెధవ వచ్చి ఆర్డర్లు ఇస్తే పుచ్చుకునే స్థితిలో లేం, ముండా కొడకా!"

కొంచెం ముందుగా ఉన్న సావిట్లో బాల్తజార్ స్నేహితులు చుట్టుముట్టారు. అప్పటివరకూ తనో మంచి పంజరం చేశాననీ, అది మోన్టియల్ కొడుకు ఏడుపు ఆపటానికి ఊరికే ఇచ్చేశాననీ అనుకున్నాడు. నిజానికి ఇవేవీ అంత ముఖ్యమైన విషయాలు కాదనీ అనుకున్నాడు.

కానీ స్నేహితుల మధ్య ఈ విషయానికి ఉన్న విలువ అతన్ని కొంచెం ఉద్రేకపరిచింది.

"అయితే యాభై పెసోలిచ్చాడా?"

"అరవై" బాల్తజార్ గట్టిగా చెప్పాడు.

"నీకు తిరుగులేదురా! అంత పెద్ద మొత్తాన్ని మోన్టియల్ నుంచి మొదటిసారి రాబట్టింది నువ్వేనేమో! పండగ చేసుకోవాలి."

సారాయి కొన్నారు. అందరితో ఒక్కో విడత బాల్తజార్ తాగాడు. మొదటి సారి బయటకి వచ్చి ఇలా తాగుతున్నాడేమో, సాయంకాలానికల్లా పూర్తిగా మత్తెక్కిపోయాడు. ఒక అద్భుతమైన కల అతని కళ్ళల్లో కదులుతోంది. అదే మాట్లాడుతున్నాడు!... వెయ్యి పంజరాలు చేసి అరవై పెసోలు చొప్పున అమ్మడం...! కాదు, కాదు– ఒక మిలియన్ పంజరాలు– అరవై పెసోల చొప్పున. అరవై మిలియన్ పెసోలు సంపాదించేవరకూ!

"ఈ డబ్బున్నోళ్ళు చచ్చిపోయే లోపల మనం వాళ్ళకి చాలానే చేసి అమ్మాలి" బాల్తజార్‌కి మత్తులో మెల్ల వచ్చేసింది.

"ఘోరమైన మనుషులు, కుళ్ళు మనుషులు. అందరూ జబ్బుల్తో చస్తున్నారు. ఎంత వెధవలంటే వాళ్ళకి కోపం కూడా రాదు."

"రెండు గంటలపాటు వాళ్ళు కూర్చున్న దుకాణంలో మోగే సంగీతంకి, రికార్డులకి డబ్బులిచ్చాడు. అందరూ బాల్తజార్ ఆరోగ్యం, అదృష్టం, ఐశ్వర్యం, ధనవంతుల చావు కోసం కోరికలు కోరారు. తాగారు. రాత్రి భోజనం వేళకి మాత్రం అతణ్ణి అక్కడే వదిలేశారు.

ఉర్సులా దాదాపు ఎనిమిదింటి వరకూ చూసింది. అతని కోసం మాంసం వండింది. దానిమీద ఉల్లిముక్కలు పేర్చింది. ఎవరో చెప్పారు బాల్తజార్ ఆనందంతో తాగి పడిపోయాడనీ, అందరికీ సారాయి కొనిపెడుతున్నాడనీ– ఆమె నమ్మలేదు. ఎందుకంటే బాల్తజార్ ఎప్పుడూ తాగలేదు.

ఆమె అర్థరాత్రి వేళకి పడుకుంది. స్నేహితులు విడిచిపెట్టేసిన చావిట్లో, బాల్తజార్ ఓ గదిలో ఉన్నాడు. కొద్దిగా వెలుతురుంది. చిన్న చిన్న బల్లలున్నాయి. ఒక్కోదానికి నాలుగేసి కుర్చీలు. కొంచెం దూరంలోనే చప్టా ఉంది. అక్కడ కొన్ని పక్షులు తిరుగుతున్నాయి. అతని ముఖం ఎర్రబారింది. ఒక్క అడుగు కూడా తీసి వెయ్యలేనని అతనికి తెలిసింది. ఇద్దరు ఆడవాళ్ళతో ఒక మంచంలో పడుకోవాలనుంది. డబ్బంతా ఖర్చుపెట్టేశాడు. వాచీ తాకట్టు పెట్టాడు– మర్నాడు డబ్బు ఇచ్చేస్తానంటూ.

కొంతసేపటి తర్వాత అతను రోడ్డు మీద గ్రద్దలా కాళ్ళు, చేతులు విసిరేసి పడి ఉన్నాడు. తన కాళ్ళ మీంచి ఎవరో బూట్లు తీసేస్తున్నారు. కానీ కమ్మటి కలను చెదరనివ్వదలచుకోలేదు.

తెల్లవారుఝామున చర్చ్‌కి వెడుతున్న ఆడవాళ్ళు అతన్ని చూడడానికి కూడా జంకారు.

చచ్చిపోయాడేమో అని!

## జ్ఞాని

"నీలాంటి బ్రహ్మచారులకు ఆడ వాళ్ళ గురించేం తెలుసు?" అడిగాడు వంశీ.

"మీకంటే బాగా తెలుసు కాబట్టే ఇంకా బ్రహ్మచారిగా వున్నాను" అన్నాడు సురేష్.

–వి.వి.సీతారామదాసు



## వృత్తి

జడ్జి: "ముద్దాయి, ఆ వ్యక్తి జేబులోని పర్సు దొంగిలిస్తుండగా చూశానంటున్నావు కదా. వెంటనే దొంగను ఎందుకు పట్టుకోలేదు?"

సాక్షి: "నా వృత్తి సాక్ష్యం చెప్పడం యువరానర్. దొంగల్ని పట్టుకోవడం కాదు."

–వి.వి.సీతారామదాసు

